# బలిదాన స్ఫూర్తి వెనుక గల అసలు విషయం అల్లాహ్ తఆలా ప్రీతిని ఆశించుట, నిష్టాపరతయే - మన అన్ని రకాల బలిదానాలలో ఇదే ఉపయోగపడును

## హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 29.06.2023 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ○ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ○ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ○ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ○ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ○ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ○

لَنْ يَّنَالَ اللّٰهَ لُحُوْمُهَا وَلَا دِمَآؤُهَا وَلٰكِنْ يَّنَالُهُ التَّقْوٰى مِنْكُمْ ۚ كَذٰلِكَ سَخَّرَهَا لَكُمْ لِتُكَبِّرُوا اللّٰهَ عَلٰى مَا هَدٰىكُمْ ۗ وَبَشِّرِ الْمُحْسِنِيْنَ

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అల్‌హజ్ అధ్యాయపు 38వ సూక్తిని పఠించి దాని అనువాదం ఇట్లు వినిపించిరి.

“ఈ బలి మాంసములు, రక్తము ఎన్నడు అల్లాహ్ వరకు చేరవని జ్ఞాపకము పెట్టుకొనుము. కాని మీ హృదయపు సత్యము అల్లాహ్ వరకు చేరును. అల్లాహ్ మార్గదర్శనము వలన మీరు అతని గొప్ప దనము ప్రకటించుటకు ఈ విధముగా అల్లాహ్ ఈ బలిదానములను మీ సేవలో నియమించి వున్నాడు. నీవు ఇస్లాం ఆజ్ఞలను పూర్తిగా ఆచరించు వారికి శుభవార్త నందించుము.”

అనంతరం ఇట్లు ఉపదేశించిరి. నేడు అజ్‌హా పండుగ. దీనిని ఖుర్బానీ (బలిదానముల) పండుగ అని కూడ అంటారు. ధన త్యాగాలు సమర్పించు అలవాటు అహ్మదీయులకు ఎలాగూ ఉన్నది. ఈ కాలంలో స్వచ్ఛమైన రీతిలో అల్లాహ్ తఆలా కొరకు ప్రాణ త్యాగం చేసే అవగాహన అహ్మదీయులకు ఉన్నట్లు బహుశా మరెవరికి లేదు కావచ్చును. అందుకే గొర్రె, మేకలు మొదలగు వాటిపై అల్లాహ్ తఆలా ఆదేశం మేరకు మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్ (పద్ధతి) ప్రకారం ఖర్చు చేయుట అహ్మదీయులకు ఎంత ఆనందం కలిగిస్తుందో అంచనా వేయలేము. ఇలాంటి బలిదానాలు చేయలేని స్థితిలో ఉన్న ప్రజల మనోభావాల పరిస్థితిని అంచనా వేయుట కష్టమే. సారాంశమేమనగా అహ్మదీయులకు ఈ రోజులలో తమ మనుభావాలను త్యాగం చేయవలసి వస్తుంది. మనోభావాల త్యాగము ఏదో సాధారణ విషయం కాదు. కావున మనోభావాలను అల్లాహ్ తఆలా ఆస్థానంలో దుఆల రూపంలో మార్చుడానికి ప్రయత్నించండి, దుఆలలో చాలా పెద్ద శక్తి గలదు. హజ్రత్ హాజిరహ్ అలైహస్సలాం మరియు హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలాం దుఆలు, దుఃఖం, వ్యాకులత, అల్లాహ్ తఆలాపై నమ్మకం వల్లనే నీటి చెలిమను అల్లాహ్ తఆలా జారీ చేసెను. నగరంను కూడ ఏర్పాటు చేసెను, అదే ఇస్లాంకు కేంద్రంగా మారెను. మనం కేవలం పశువులను బలిదానం చేయు గుణపాఠమే ఈ ఖుర్బానీ పండుగతో నేర్చుకోకూడదు. బలిదాన స్ఫూర్తి వెనుక గల అసలు విషయం అల్లాహ్ తఆలా ప్రీతిని ఆశించుట, నిష్టాపరతయే. అన్ని రకాల మన బలిదానాలలో ఇదే ఉపయో గపడునని తెలుసుకోవలెను.

హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాం తమ దివ్య స్వప్నం వలన హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలాంతో

ఇట్లనిరి. నిన్ను బలిదానమిస్తున్నట్లు నేను స్వప్నంలో తిలకించాను. దీని గురించి నీ అభిప్రాయమేమిటి? తెలుపుము. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటను ఆశించు ఈ కుమారుడు ఇట్లు సమాధానిమిచ్చెను. ఓ నా తండ్రి! నీకు అందిన ఆదేశం విధంగానే నువ్వు చెయ్యుము. అనంతరం తన మెడను కత్తి క్రింద పెట్టెను. ఈ తండ్రి కుమారుని త్యాగపు స్ఫూర్తిని మెచ్చుకొంటూ అల్లాహ్ తఆలా కుమారుని మెడను కత్తితో వధించకుండా తండ్రిని నిలువరించెను. కుమారుని బదులుగా పశువును బలిదానం ఇవ్వాలని ఆదేశించెను. వాస్తవానికి ఈ స్ఫూర్తి అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ఆచరణాత్మక ప్రదర్శనగా మారెను. దానిని అల్లాహ్ తఆలా ఆమోదిస్తు దానిని ఇస్లామీ ప్రాథమిక సూత్రాలలో చేర్చెను. ఈ మానవ బలిదానం బదులుగా పశువు బలిదానంను కేవలం బాహ్యంగా చూపుటకే మాత్రమే పెట్టక హజ్ సందర్భంన లేదా పండుగ సమయంన బలిదానమివ్వాలని ఆదేశించి ఇట్లు స్పష్టం చేసెను. నిష్టాపరతను దృష్టియందుంచుకొని ఈ బలిదానాలు చేసినప్పుడు, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు చేసినప్పుడు మాత్రమే ఇవి ఆమోదించబడును.

ఈ విషయంనే నేను పఠించిన సూక్తిలో అల్లాహ్ తఆలా వివరించెను. ఈ బలిదానపు తత్వం మరియు ఉద్దేశంను ఈ సూక్తి ఆధారంగా ప్రస్తావిస్తు హ్రజత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. “అల్లాహ్ తఆలా ఇస్లాం శాసనంలో అనేక ముఖ్య విషయాల కొరకు ఆదర్శాలను సాష్థపించాడు. మానువుడు తన సర్వ శక్తులను ఒడ్డుతూ తమ మొత్తం ఉనికితో అల్లాహ్ తఆలా మార్గంలో త్యాగం కావలెననే ఆదేశం గలదు. అందుకే బాహ్య త్యాగాలు ఇదే స్థితి కొరకు ఆదర్శంగా సూచించబడెను. కాని ఈ బలిదానంతో అసలు ఉద్ధేశంను తెలుపుతు అల్లాహ్ తఆలా ఇట్లు సూచించెను. ఈ బలి దానాల మాంసములు, రక్తము ఎన్నడు అల్లాహ్ వరకు చేరవని జ్ఞాపకము పెట్టుకొనుము. కాని మీ హృదయపు సత్యము అల్లాహ్ వరకు చేరును. అనగా దేవునితో ఎంతగా భయపడవలెననగా అతని మార్గంలో మరణించుము. మీరు మీ చేతులతో మీ బలిదానాలను వధించినట్లే మీరు దైవమార్గంలో ప్రాణాలర్పించండి. ఈ స్థాయికి చేరని నిష్టాపరత ఇంకా సంపూర్ణం కానట్లే.

బలిదానమిచ్చు వ్యక్తి ఇటువంటి నిష్టాపరత, ఇలాంటి ఆలోచన కలిగి ఉండవలెను. లేనిచో బాహ్య బలిదానం వ్యర్థమే. పండుగ సందర్భంన బలిదానాలు ఇచ్చుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుటకు దుఆలు చేయండి. అల్లాహ్ తఆలా మనతో ఆశించిన, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మనకు సూచించిన స్వచ్ఛమైన నిష్టాపరతను మనలో కలిగించుగాక! దానిని వారి సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి, శిక్షణ వలన అనుచరులు (రజి) పొంది, తమ జీవితమంలో భాగంగా చేసికొని ఉండిరి. వారి ప్రతి క్షణం త్యాగాలలోనే గడిచెను, వారి సత్కర్మలు మనకు ఆదర్శం. ఈ కాలంలో హ్రజత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ద్వారా అల్లాహ్ తఆలా వాటిని పునరుద్ధరించెను. వారు (అ) నిష్టాపరతతో కూడిన మార్గాలలో నడవాలని పదే పదే మనకు ఆదేశించిరి.

హ్రజత్ ముహమ్మద్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మంను మానవుడు ఎప్పుడు అర్థం చేసుకోగలడనే విషయాన్ని వివరిస్తు హ్రజత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా పవిత్రునిగా చేయనిదే ఎవరు పవిత్రులు కాలేరు. అల్లాహ్ తఆలా ఆస్థానంలో అతని ఆత్మ వినయం, విధేయతతో పడినప్పుడు అతని దుఆ ఆమోదించబడును, అతడు నిష్టాపరునిగా మారును, అప్పుడు అతడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మంను అర్థం చేసుకోగలడు. లేనిచో అతడు ధర్మం, ధర్మం అంటున్నది, ప్రార్థన మొదలగు చేస్తున్నది కేవలం ఆచారం మరియు ఆలోచనలు అనబడును. తాత ముత్తాతలతో వింటున్న వాటిని ఆచరిస్తున్నాడు. ఈ వినయం, వినమ్రతతో అల్లాహ్ తఆలా ఆస్థానంలో

మోకరిల్లడం వల్లనే హ(జత్ ఇబ్రాహీమ్ (అ), హ(జత్ ఇస్మాయీల్ (అ) మరియు హ(జత్ హాజిరహ్ (అ) ఆమోద స్థాయిని పొందారు. వారి ఆమోదిత దుఆల ఫలములనే మనం నేటి వరకు తింటున్నాము. ఆ ఆమోదిత దుఆల ఫలితంగానే వారి సంతానంలో ఎంతటి గొప్ప వ్యక్తి జన్మించెననగా అతనితో అనుబంధం వలన, అతణ్ణి అనుసరించడం వలన దేవుడు లభిస్తాడు, దుఆలు ఆమోదించబడతాయి. మనం నిజంగానే వాగ్దత్త మసీహ్‌ని నమ్మినచో నిష్టాపరతను అవలంభిస్తు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మం గురించి అవగాహన పెంచుకోవలెను. అప్పుడు అల్లాహ్ తఆలా ఎలా మన దుఆలను వింటాడో చూడండి.

ఇలాగే బలిదానపు తత్వం, నిష్టాపరత వాస్తవికతను తెలుపుతు ఒక చోట హ(జత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. సత్యమూర్తులు ఆత్మ, ఆధ్యాత్మికంగా అల్లాహ్ తఆలా వైపు లేపబడుతారు. వారి మాంసం, శరీరం, వారి ఎముకలు అల్లాహ్ తఆలా వరకు చేరవు. తమ కర్మలను పిరిశీంచుకోండని మరల ఉపదేశించబడెను. సత్కర్మలే మానవుని పెట్టుబడి. ఆ పెట్టుబడి వల్లనే మానవుని బలిదానాలు ఆమోదించ డతాయి. అల్లాహ్ తఆలా హక్కులు చెల్లించుటను మరియు అతని దాసుల హక్కులు చెల్లించుటను సత్కర్మలంటారు.

ఇంకా వివరిస్తు హ(జత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ప్రకృతి ప్రాచీన చట్టం ప్రకారం సర్వం అనగా నిష్టాపరత అవగాహన మరియు దాని ఫలములు సంపూర్ణ జ్ఞానంతోనే లభిస్తాయి. భయం, భక్తి, కృతజ్ఞతకు పునాది సంపూర్ణ జ్ఞానమే. సంపూర్ణ జ్ఞానం ప్రసాదించబడిన వ్యక్తికి భయం, భక్తి కూడ పూర్తిగా అందించబడెను. భయం, భక్తి పూర్తిగా ప్రసాదించబడిన వ్యక్తికి దుస్సాహసంతో ఏర్పడే పాపం నుండి విముక్తి లభించెను. అల్లాహ్ తఆలా జ్ఞానం లభించిన వారెంతో అదృష్టవంతులు.

అల్లాహ్ తఆలా భయం, భక్తి మనసులో ఏర్పడినదని తెలుసుకొనుటకు గల ప్రమాణం ఏమనగా అతడు ప్రతి పాపం నుండి దూరముండవలెను. మానవ బలహీనత వలన ఎప్పుడైనా ఏదేని తప్పిదం జరిగినచో వెంటనే క్షమాపణ యాచిస్తు అల్లాహ్ తఆలా వైపు మోకరిల్లవలెను. విశ్వాసి ఎన్నడు దుస్సాహసంతో తప్పులకు పాల్పడడు. అతనిని ఎల్లప్పుడు అల్లాహ్ తఆలా అభిమానం ఆవహించుకొనును. నిజమైన విశ్వాసం ఇదే. నన్ను అల్లాహ్ తఆలా చూస్తున్నాడని, నా మనసులోని విషయాలు కూడ అల్లాహ్ తఆలాకు తెలుసననే నమ్మకంతో అతను అనుక్షణం జీవిస్తాడు.. కావున అల్లాహ్ తఆలాకు ఇష్టం లేని ఏ పని నేను చేయకూడదు. ఈ స్థితి ఏర్పడినప్పుడు ఇదే అసల్ ఇస్లాం అగును, దీనినే ఒక విశ్వాసి ఆచరించవలెను. ఇస్లాం యొక్క ఇటువంటి స్థితి ఏర్పడినప్పుడు దీని వలన మానవుడు తన ప్రాణం త్యాగం చేయుటకు సిద్ధమైతాడు, ప్రతి త్యాగం కొరకు సన్నద్ధమైతాడు. ఇదే దైవ ప్రీతిని పొందుటకు కారణమగును. ప్రతి మాట, ప్రతి పని అల్లాహ్ తఆలాను రాజీ పరచుకొనుటకే చేయును. ఇదే పరిస్థితి నిజమైన ఇస్మాయీలి త్యాగంనకు దర్పణమగును. కావున ఈ సంపూర్ణ ప్రేమ, పూర్తి అభిమానం మనకు బోధించుటకు ఈ పండుగ కారణం కావలెను. పశువుల బలిదానమివ్వడం, వాటి మాంసంను తినడంతోనే పండుగ కాదు. నేడు మనం ఈ విజ్ఞాన విషయంను అర్థం చేసుకున్నచో దుఆ ఆమోదపు గొప్ప సంకేతంను కూడ మనం చూడగలం. విజయాల దృశ్యాలను మనం మన జీవితాలలోనే తిలకించగలం.

స్వచ్ఛమైన నిష్టాపరత కల్పించుకోవడంతో పాటు స్థోమత గల వారు బాహ్య బలిదానం కూడ ఇవ్వవలెను. ఈ బాహ్య బలిదానాలు కూడ సున్నత్ అనబడును. ఇబ్రాహీమీ సున్నత్‌ను ఇస్లాం ప్రత్యేకంగా జారీ చేసెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎల్లప్పుడు ఈ బలిదానమిచ్చారు. సమాజంలోని పేదల తరపున వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఈ బలిదానమిచ్చేవారు. ఈ బాహ్య బలిదానం కూడ

ప్రజల హక్కులు చెల్లించుటకు ఒక కారణమగును. దీని వలన కూడ దేవుని పట్ల అభిమానం పెరుగుతుంది. ప్రజల సేవ కూడ మానవుడు దేవుని ప్రేమను పొందుటకు చేస్తాడు. ఈ బాహ్య బలిదానం, బాహ్య కర్మల తత్వమేమనగా శరీర బాహ్య కర్మలు, కర్మల ప్రభావం ఆత్మపై కూడ పడును.

స్థోమత గల ప్రజలు పండుగ బలిదానం కొరకు లక్షలు ఖర్చు చేస్తుంటారు. కావున వారు ఇతర పేదల అవసరాలు తీర్చుటకు కూడ వారిని ఆదుకోవలెను, వారి అవసరాలను తీర్చ వలెను. మనలో నిష్పాపరతను కల్పించుకొని అల్లాహ్ తఆలా అభీష్టం మేరకు తమ స్థితులను మార్చుకొనుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! మనం పూర్తిగా అతని కొరకే అంకితం అగుదుముగాక! త్వరగా అల్లాహ్ తఆలా మనకు విరోధుల నుండి మోక్షం ప్రసాదించుగాక! మన బలిదానాలను ఆమోదించుగాక! ఏదో కారణం వలన బలిదానం చేయలేకపోయిన వారి నియ్యత్ (ఉద్దేశం) ప్రకారం వారికి ప్రతిఫలమివ్వుగాక! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దాసునిగా అవతరించిన మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్‌ను విశ్వసించుటకు ముస్లింలకు సద్బుద్ధి ప్రసాదించుగాక!

కేవలం అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు ఖైదీల కఠిన జీవితాన్ని గడుపుతున్న వారి త్యాగాలను కూడ అల్లాహ్ తఆలా ఆమోదించి, త్వరగా వారి విడుదలకు ఏర్పాట్లు చేయుగాక! అమరుల కుటుంబాలను అల్లాహ్ తఆలా రక్షించుగాక! దేవునితో అనుబంధంలో ముందడుగు వేయుటకు వారిని అనుగ్రహించుగాక! ప్రపంచంలో అశాంతి, అల్లర్లు, యుద్ధములు అంతమగుటకు కూడ దుఆ చేయండి. పాకిస్తాన్‌లోని అహ్మదీయుల కొరకు ప్రత్యేకంగా దుఆ చేయండి. వారి ధన, ప్రాణ, మనోభావాల త్యాగాలను ఆమోదించుగాక!

బుర్కినాఫాసూ, బంగ్లదేశ్, అల్‌జజాయిర్ మరియు ప్రపంచంలోని అహ్మదీయులందరి కొరకు దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వారందరిని కరుణించి, అనుగ్రహించుగాక! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకం ప్రపంచవ్యాప్తంగా రెపరెపలాడుటకు, దైవ ఏకత్వంను వ్యాపింపచేయుటకు అహ్మదీయులందరు సదా తమ ప్రతిజ్ఞను పూర్తి చేస్తూ ప్రతి త్యాగంనకు సిద్ధంగా ఉందురు గాక! అల్లాహ్ తఆలా మనందరిని ఇందుకు అనుగ్రహించుగాక!

(ఖుత్బా సానియా, దుఆ తర్వాత హుజూరె అన్వర్ ఇట్లనిరి. మీరందరికి **పండుగ శుభాకాంక్షలు**, ప్రపంచంలోని అహ్మదీయులందరికి కూడ **పండుగ శుభాకాంక్షలు**. అస్సలాము అలైకుమ్ వరహ్మాతుల్లాహి వబరకాతుహు)

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*